A1TV NEWS

ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 41 మంగళవారం 08 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /

# వరద బాధితులకు సాయం మాటల్లో కాదు చేతల్లో.-సీఎం జగన్

-పోలవరం పునరావాస ప్యాకేజీకి త్వరలోనే కేంద్రం ఆమోదం.
-క్రెడిట్ కోసం పాకులాడే ప్రభుత్వం కాదు మనది.
-నిర్వాసితులను నట్టేట ముంచిన చంద్రబాబు.



ఆంధ్ర ప్రగతి అల్లూరు ఆగస్టు 7:
"మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్నది మీ కోసమే.. నా సంకల్పం, తపన, తాపత్రయం అంతా ప్రజలకు న్యాయం చేయడమే" అని సీఎం జగన్ ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి జగన్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నేడు పర్యటించారు. ఈ సందర్భంగా కూనవరం, వీఆర్‌పురం మండలాల బాధిత గ్రామాల ప్రజలతో సీఎం జగన్ ముఖాముఖి నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

బాధితులందరికి సాయం అందేలా ప్రభుత్వం చర్యలు.. అధికారులు వారంపాటు గ్రామాల్లోనే

గోదావరి నది పొంగి వరద వచ్చిన పరిస్థితిలో దాదాపుగా 16 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో నీళ్లు రావడంతో మన ప్రాంతాల్లో ఎక్కడెక్కడైతే నష్టం జరిగిందో ఆ నష్టంకు సంబంధించి కలెక్టర్‌కు వరద వచ్చినప్పుడే ఆదేశాలు ఇచ్చామని సీఎం జగన్ స్పష్టం చేశారు. వరదలు వచ్చినప్పుడు తాను ఫోటోల కోసం వచ్చి వెళ్లకుండా అధికారులకు అన్ని రకాలుగా అవసరమైన వనరులు ఇచ్చానని అన్నారు. వారం రోజుల పాటు అధికారులు సహాయక కార్యక్రమాల్లో అలసత్వం లేకుండా పని చేశారని, గ్రామ సచివాలయాల దగ్గర నుంచి వాలంటీర్ల వ్యవస్థ వరకు ప్రతి వ్యవస్థను యాక్టివేట్ చేసి ఏ ఒక్కరికి ఇబ్బంది జరుగకుండా ఈ నాలుగేళ్ల పాలనలో చేశామని పేర్కొన్నారు. అధికారులు ఈ వారం రోజులు ప్రతి ఇంటికి వెళ్లి సహాయం అందించమని చెప్పానని, ఇందులో భాగంగానే ఈరోజు కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు.

మిగతాది 4లో...




## ఆశ వర్కర్లపై పనిబారం తగ్గించాలి.

### -ఏ ఐ టి యు సి డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7 : సోమవారం ఏఐటీయూసీ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లాలో పనిచేస్తున్న ఆశ వర్కర్లపై పనిబారం తగ్గించాలని నంద్యాల కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా ఆశ వర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షుడు డి .శివ బాలకృష్ణ మరియు నంద్యాల జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రమేష్ బాబు గారుమరియు అబ్బాస్ గారు హాజరయ్యారు. కార్యక్రమంలో శివ బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్స్ పై పని భారం తగ్గించాలని , ఆశ వర్కర్లకు టు జి మొబైల్ ఇచ్చి పని చేయని సెల్లులలో పని చేయాలని, దానిలో 14 రకాల యాప్లతో పనిచేయాలని, సచివాలయాలలో ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాలని, రిజిస్టర్లో ప్రతిరోజు సంతకాలు చేయాలని మరియు మొబైల్ రీఛార్జిలు వాళ్ళ సొంత ఖర్చులతో వేయించుకుని పని చేయించాలని పనిచేయని యెడల అధికారులు ఒత్తిడి గురిచేసి వారిని తొలగిస్తామని బెదిరిస్తున్నారు, అలాగే ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చేపిస్తూ వారిని పని ఒత్తిడి గురి చేయడం జరుగుతుంది. ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది వారి యొక్క డిమాండ్లను పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్వర్ ,ఆశ వర్కర్లు అందరూ పాల్గొనడం జరిగింది.

# కృష్ణమ్మ పరువళ్లతో పుడమి తల్లి తడిసేదిన్నడో.

**- ఎండుతున్న పైర్లు- తెలుగు గంగ కేసి కెనాల్ కుందు నదుల్లో కనిపించని జలకల. -ఆందోళన చెందుతున్న అన్నదాతలు**



ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఆగస్టు 7:
ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు జిల్లా రాయలసీమ ప్రాంతం కృష్ణమ్మ జలంతో పుడమి తల్లి తరిసేది ఎన్నడో నని అన్నదాతలు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఎగువన కురిసిన వర్షాలతో శ్రీశైలం రిజర్వాయర్లో దాదాపు 860 అడుగులకు నీటిమట్టం చేరింది. నంద్యాల జిల్లాలో దాదాపు మూడు లక్షల ఎకరాల్లో రైతులు వివిధ రకాలైన పంటలను ఈ సాగునీటి పై ఆధారపడి వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తారు. అయితే ఇటీవల కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో సాగునీరు వస్తుందన్న ఆశతో కొన్ని రకాలైన పంటలను రైతులు సాగు చేశారు. శ్రీశైలం రిజర్వాయర్ లో 840 అడుగులకు చేరుకోగానే పోతిరెడ్డిపాడు వద్ద వెలుగోడు రిజర్వాయర్ కు తాగునీరు వచ్చేది. కానీ ప్రస్తుతం ఎనిమిది వందల అరవై అడుగులకు చేరిన సాగునీరు అందించకపోవడంతో కుందూ నది కేసీ కెనాల్ తెలుగు గంగ కాలువలు ఎడారులను తలపిస్తున్నాయి. ఇప్పటికే సాగుచేసిన కొన్ని పంటలు సాగునీరు లేక ఎండు ముఖం పట్టాయి. అధికారులు ప్రజా ప్రతినిధులు సాగునీటి పై స్పష్టత ఇవ్వకపోవడంతో అన్నదాతల్లో కలవరం మొదలైంది. సాగు చేసిన పంటలకు రైతులు వేలాది రూపాయల్లో పెట్టుబడి పెట్టారు. సాగునీటి పై స్పష్టత లేకపోవడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో అయోమయ స్థితిలో పడ్డారు. నేడు నంద్యాలలో జరిగే ఐఐబి మీటింగ్లో ప్రజా ప్రతినిధులు అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులు కచ్చితంగా సాగునీరు అందించే నిర్ణయం తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. మరి ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచి చూద్దాం.

# స్పందన కువచ్చిన ఫిర్యాదులను విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

## జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7:
నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి 110 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు .

చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.

స్పందన ఫిర్యాదులలో ఎక్కువగా సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు,అత్తరింటి వేదింపులు మొదలగునవి ఉన్నాయి.

ఫిర్యాదులలో కొన్ని ...

1). నా చినీపండ్లతోట పక్కన కంకర క్రషర్ మిషన్ ఉండడం వలన మిషన్ నుంచి వచ్చే దుమ్ముదులి నా పంట పైన పడి నాకు నష్టం వాటిల్లుతుందని నేను వారికి చెప్పగా వారు కొంత నష్టపరిహారం ఇస్తాననిచెప్పి ఇప్పుడు నష్టం పరిహారం ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకోపో అని బెదిరిస్తున్నారని నాకు న్యాయం చెయ్యండి అని పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన టి. శివరామిరెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2). నేను గుల్లదుర్తి గ్రామానికి చెందిన ఎస్. రఘునాథ్ రెడ్డికి నాలుగు లక్షలు విలువచేసే లారీ టైర్లు ఇచ్చాను. అతను పది రోజులకు డబ్బులు ఇస్తానని చెక్ ఇచ్చినాడు. కానీ చెక్ ఇచ్చిన అకౌంట్ లో డబ్బులు లేవు. ఇంతవరకు అతను డబ్బులు ఇవ్వలేదు నాకు న్యాయం చేయండి అని కొప్పుల.వెంకట శివారెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

3). నాకు అల్వకొండ గ్రామపంచాయతీలో సొంత ఇల్లు ఉంది. నా ఇంటి పైన నేను మరొక రూమ్ వేసుకుంటుండగా గ్రామంలోని కొందరు వ్యక్తులు అడ్డు తగులుతున్నారు. నాకు న్యాయం చేయండి అని అల్వకొండ గ్రామానికి చెందిన హుస్సేన్ బి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

4). నాకు శిరివెళ్ల గ్రామానికి చెందిన మద్దిలేటి తో 2001 లో వివాహం జరిగింది. నా కట్నం కింద మా నాన్న గారు ఒక ఇంటిని ఇద్దరి పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించినారు.కొన్ని కారణాలవల్ల కోర్టు నుండి విడాకులు తీసుకోవడం జరిగింది.ఇప్పుడు నా కూతురు పెళ్లి నిమితం ఆ ఇంటిని ఇవ్వమని అడుగగా నా భర్త ,అత్త మామ లు ఇవ్వకుండా గొడవ చేస్తున్నారని నాకు న్యాయం చేయండి అని శిరివెళ్ల గ్రామానికి చెందిన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి జె.వి సంతోష్ గారు, తాలూకా యుపిఎస్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సూర్య మౌళి పాల్గొన్నారు.



# స్పందన ఫిర్యాదులు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలి.

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 07:
జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించి మళ్లీ రీఓపెన్ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం ఆడిట్ లో ప్రజలు అసంతృప్తి చెందిన కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టికి సారించి పరిశీలించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులు పూర్తి చేయడంతో పాటు ఇంకా ప్రారంభించని పనులు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు
1)నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామ కాపురస్తురాలు రాణేమ్మ గత 10 సంవత్సరాల నుండి సర్వే నంబర్ 345/%ూ%2 లో 1.50 ఎకరాల భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని... కానీ ఇంత వరకు ఆ భూమికి "డీ పట్టా" ఇవ్వలేదని... సంబంధిత భూమిని నా పేరు మీద డీ పట్టా ఇప్పించి మమ్ములను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరు గారికి దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
2) కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామంలోని ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్డ్ భూములలో 32 మంది రైతులు గత 20 సంవత్సరాల నుండి భూములు సాగు చేసుకుంటున్నామని... మాకు ఢీ పట్టాలు, పాస్ పుస్తకాలు ఇవ్వాలని కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు.
3)నందికొట్కూరు కాపురస్తురాలు మల్లేపోగు వసుందరమ్మ తనకు 2021 వ సంవత్సరంలో ప్రకాశం జిల్లా మార్కాపురం కు చెందిన చిలుకా




సోలమన్ రాజు నందికొట్కూరు లోని ఏబిఎం ఎయిడెడ్ పాఠశాలలో ఎయిడెడ్ టీచర్ పోస్ట్ ఇప్పిస్తానని నమ్మించి 3 లక్షల రూపాయలు తీసుకొని ఇంతవరకు డబ్బు తిరిగి ఇవ్వడం లేదని మాకు డబ్బును తిరిగి ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 218 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్-ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.



# పూర్వపు బడి తోటను మళ్ళీ బడితోటగా మార్చేందుకు కృషి.

ఆంధ్ర ప్రగతి మహానంది జులై 7:
మహానంది మండల కేంద్రమైన ఎం.తిమ్మా పురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వపు బడి తోట 1.14 సెంట్ల స్థలం పిచ్చి మొక్కలు పెరిగటంతో జిల్లా పరిషత్ సి ఇ వో ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ,పాఠశాల పూర్వ విద్యార్థులు కలిసి బడి తోట స్థలంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జె సి బి తో దాదాపు పన్నెండు గంటలు పిచ్చి చెట్లు తీయించి పక్కనేవున్న సొసైటీ వారి సహకారంతో సరిహద్దులు ఏర్పాటు చేసి మొక్కలు నాటి బడి తోట గా మార్చేందుకు శ్రీకారం చుట్టారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

. రైతులకు ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు అన్నారు. సోమవారం నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యములో నంద్యాల మండలము లోని హోల్ సేల్ డీలర్లకు మరియు ఎరువుల కంపెనీల సేల్స్ మేనేజర్ లకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగినది.ఇందులో భాగంగా ఎరువుల కంపెనీలు ఎరువులను అలాట్మెంట్ చేసేటప్పుడు ప్రతి హోల్ సేల్ డీలర్లను మరియు కంపెనీ నుండి ఫామ్ ఓ వున్న డీలర్లకు అందరికీ సమానంగా అలాట్ చేయాలని కంపెనీ సేల్స్ మేనేజర్ లకు తెలియజేయడం జరిగినది.అలాగే హోల్ సేల్ డీలర్లు రిటైల్ డీలర్లకు ఎరువులు ఇచ్చేటప్పుడు ఇతర ఎరువులను కచ్చితంగా తీసుకోవాలని కానీ, అధిక ధరలకు ఇవ్వడం కానీ చేస్తే వారిపై %ఖీజూ% 1985 ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.తరువాత ఎరువుల వాగన్ వచ్చేటప్పుడు 2-3 రోజుల ముందుగానే ముందస్తు ఎరువుల పంపిణీ ప్రణాళిక ని సమర్పించాలని, ఎరువుల వాగన్ వచ్చిన వెంటనే సమాచారము ఇవ్వాలని, ఎరువుల వాస్తవ పంపిణీ రిపోర్ట్ వాగన్ వచ్చిన 1-2 రోజులలో సమర్పించాలని తెలియజేయడం జరిగినది. ఈ




కార్యక్రమములో నంద్యాల మండలములోని హోల్ సేల్ డీలర్లు, కంపెనీల సేల్స్ ఆఫీసర్స్ లు పాల్గొన్నారు.

# ఫ్రూట్ మార్కెట్ అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి.

- రైతులు,పండ్ల వ్యాపారులకు కోలుకోలేని దెబ్బ.

....పన్నులు వసూలు చేస్తారు..సౌకర్యాలు కల్పించరు.

...అధికార పార్టీ నాయకులు,కలెక్టర్ భాదితులకు న్యాయం చేయండి.

మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్ట్ 7:
నంద్యాల కూరగాయల మార్కెట్లో జరిగిన అగ్నిప్రమాదం బాధాకరమని,రైతులు,పండ్ల వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు.ఉదయం మార్కెట్లో జరిగిన ప్రాంతాల్లో పర్యటించారు.ప్రమాదం జరిగినా సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు రైతులవద్ద భారీ స్థాయిలో పండ్లు కొనుగోలు చేసి వ్యాపారాలు చేసేవారన్నరు.అకస్మాత్తుగా జరిగిన అగ్ని ప్రమాదంలో పండ్లతో పాటు వాహనాలు పూర్తిగా కలిపోయాయన్నారు.ఈ ప్రమాదంలో దాదాపు లక్షల్లో ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీ కి లక్షల్లో బా కడుతున్నారు.కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు.కోటి రూపాయలతో కట్టిన షెడ్డు నిరుపయోగంగా మారిందని అన్నారు.మార్కెట్ కు రోజు ఎందరో వస్తున్నా ఎక్కడా అగ్నిమాపక నిభందనలు లేవన్నారు.ఎమ్మెల్యే,కలెక్టర్ పర్యటించారు కానీ నేటికీ ప్రభుత్వ సహాయం అందించలేదని అన్నారు.ప్రభుత్వం వెంటనే భాదితులు నష్టపరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖలీల్,పల్లె వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ప్రకృతిని సంరక్షించుకోవాలి.

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు ఆగస్టు 7:
ఓర్వకల్లు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలాగే చార్లీ స్కూల్లో ప్రకృతి పర్యావరణం గురించి విద్యార్థులకు అవగాహన కలిగించి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.మొక్కల వల్ల కలిగే ఉపయోగాలు విద్యార్థులకు వివరించడం జరిగింది.అనంతరం ప్రకృతి పర్యావరణవేత భాస్కర్ నాయుడు. ఐఎచ్ఆర్సి స్టేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు. ఐఎచ్ఆర్సి స్టేట్ మహిళా అధ్యక్షురాలు అనీషా పాష. ఐహెచ్ఆర్సీ నాయకురాలు కళ్యాణీ. రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆర్విఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ మాట్లాడుతూ మొక్కలు ఉంటేనే మనతో పాటు సమస్త మానవాళికి అలాగే సమస్త జీవులకు ఆహారం లభిస్తుంది.చెట్లవల్లే వర్షాలు కురుస్తాయి మన అందరికి కావలసిన నీటిని అందిస్తాయని అన్నారు.అంతేకాకుండా చెట్లను విరివిగా పెంచి కాపాడి పర్యావరణాంన్ని భావితరాలకు మంచి వాతావరణాంన్ని అందించే బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ ప్రకృతిపై అవగాహన కలిగి ఉండాలి అలాగే ప్రకృతి పై బాధ్యత కలిగి ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి పెంచాలని మొక్కలు వానకు పిలుపులు అని అన్నారు. అంతేకాకుండా ఇప్పుడు వెలువడుతున్న దుమ్ము ధూళి వల్ల మొక్కలు కార్బన్ డయాక్సైడ్ ను పిల్చుకొని మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్ వెలువరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామచంద్రారెడ్డి. భాస్కర్. చార్లీ స్కూల్ హెచ్ఎం రోస్లి .మేఘ. విద్యార్థి సంఘం నాయకులు రామ్. బాలకృష్ణ నాయక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ విద్యార్థి,యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆంధ్ర ప్రగతి ఆదోని ఆగస్టు 7:
స ఆదోని పట్టణంలో వివేకానంద స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ విద్యార్థి,యువజన సంఘం ఆదోని కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు షేక్.రియాజ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర



వ్యాప్తంగా విద్యా,వ్యవస్థ మరియు నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్ విడుదల కొరకు ఉద్యమించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునివడం జరిగింది అనంతరం ఆదోని డివిజన్ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లును ఆదోని డివిజన్ కార్యదర్శి గా రామకృష్ణను మరియు కమిటీ సభ్యులుగా విరేశ్,పవన్, కళ్యాణ్ ను నియమించడం జరిగింది. అనంతరం నూతన ఎన్నికైన సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు షేక్.రియాజ్ అభినందించడం జరిగింది,విద్యా వ్యవస్థలో జరిగే అన్యాయలను మరియు నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్ లపై ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి.దివాకర్,జిల్లా నాయకులు,ఉస్మాన్,రమేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 7:
నంద్యాల నియోజకవర్గం స్థానిక 38వ వార్డ్ %ూ% నగర్ నందు ప్రభుత్వ ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రతి గడప గడప దగ్గరికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ అదే విధంగా ఏదైనా సమస్యలు ఉంటే తక్షణమే అధికారులను పరిష్కరించి దిశగా ఆదేశాలు జారీచేశారు. గడప గడప దగ్గర ప్రజలను ఆప్యాయతగా పలకరిస్తూ ప్రభుత్వం ద్వారా వారు పొందుతున్న పథకాలను తెలియజేస్తూ ఎమ్మెల్యే శిల్పా రవి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏదైనా సమస్యలు ఉంటే మా ద్వారా గాని ప్రభుత్వం ద్వారా గాని పరిశీలించి పరిష్కార దిశగా చూస్తానని ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది.

# నంద్యాల ల్యాబ్ నందు విత్తనము, ఎరువు మరియు మట్టి పైన శిక్షణా కార్యక్రమంప్రారంభం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7:
నంద్యాల ఐఏఎల్ ల్యాబ్ నందు నంద్యాల జిల్లాలోని మిగతా ఆరు నియోజకవర్గాల ఐ ఏ ఎల్ ల్యాబ్ కు సంబంధించిన వ్యవసాయ అధికారులు మరియు విస్తరణ అధికారులకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమము విత్తనము ఎరువులు మరియు మట్టి పైన ఈ రోజు జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్ రావు గారి చేత శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడినది . డీఈవో మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాలోని రైతు సోదరులందరూ విత్తనము మరియు ఎరువుల నాణ్యత ప్రమాణాలను ఉచితంగా తెలుసుకునేందుకుశాంపిల్స్ ల్యాబ్ కు తెచ్చిన వెంటనే ఫలితాలను ఒక వారంలో రైతులకు అందజేయడం జరుగుతుందిఅని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతు సోదరులందరూ ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేశారు . వ్యాపార నమూనాలలో , 499 శాంపుల్స్ ఇప్పటివరకు పరీక్షించి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని పొందిందని తెలియజేయడం జరిగింది. విత్తనమునకు సంబంధించి మొలక శాతం, తేమ శాతం , జన్యు స్వచ్ఛత మరియు ఎరువులకు సంబంధించి నత్రజని ,భాస్వరం, పొటాషియం మరియు ఇతర పోషకాలను కనుగొనడం జరుగుతుంది. ఈ ఆరు రోజులలో మొదటి రెండు రోజులు విత్తనము మూడు రోజులు ఎరువులు మరియు ఒకరోజు మట్టి పైన రిసోర్స్ పర్సన్స్ అయినటువంటి ఏవో నాగేంద్రప్రసాద్ , వెంకటేశ్వర్ రెడ్డి మరియు ఉష రాణిలు వీరందరికీ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

ఆంధ్ర ప్రగతి తెలుగు దినపత్రిక

మంగళవారం - 08 -ఆగస్ట్ - 2023

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7:

కిందిస్థాయి ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఎస్ మహబూబ్ బాషా డాక్టర్ వరప్రసాద్లపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతాం.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నటువంటి ఎస్ మహబూబ్ బాషా, అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నటువంటి వరప్రసాద్ ఇద్దరు కూడా ఆపరేషన్ థియేటర్లలో డ్యూటీలు వేయించడంలో పెత్తనం చెలాయిస్తూ తమకు ఆపరేషన్ కోసం వచ్చిన పేషంట్ల నుండి డబ్బు ఎవరైతే వసూలు చేసి ఇస్తారో వారికి డ్యూటీలు వేస్తూ, డబ్బు వసూలు చేసి ఇవ్వని వారిని బయట డ్యూటీలు వేస్తూ కింది సాయి ఉద్యోగులను,మహిళా ఉద్యోగులను వేధింపులకు పాల్పడుతున్నారని వారు తెలిపారు.వరప్రసాద్ ఏమో కర్నూల్ నుంచి అప్ అండ్ డౌన్ చేస్తూ సక్రమంగా విధులకు హాజరు కాకుండా ఏదో తుతూ మంత్రంగా వచ్చి వెళ్తున్నాడని, ఇదేంటని అడిగినటువంటి పై అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మహబూబ్బాషనేమో సూపర్డెంట్ లేనప్పుడు సినియర్ డాక్టర్లు ఉన్నప్పటికీ ఇన్చార్జి సూపర్డెంట్ గా బాధ్యత తీసుకోని విధులు నిర్వహిస్తూ తన పెత్తనం చెలాయిస్తూ నన్ను ఎవరు ఏం చేసుకోలేరు అంటూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తూ కిందిస్థాయి ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని, ఈ విధంగా చేయడం వల్ల మీరు నిర్వాకం నచ్చక జనరల్ డ్యూటీ అటెండర్లులు ఉద్యోగం చేయడానికి భయపడుతున్నారని అందుకే అక్కడ పోస్టులు ఖాళీ అవుతున్నాయని వారన్నారు.నంద్యాలలో సొంత క్లినికల్ నడుపుతూ ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చినటువంటి పేషంట్లను తమ క్లినిక్ కు రావాలంటూ రిఫర్ చేసుకుంటున్నారని వారు తెలిపారు. ఆపరేషన్ థియేటర్లలో రూల్ ప్రకారం పురుషులు ఉండకూడదనేటువంటి రోలు ఉన్నప్పటికీ మహిళా ఉద్యోగులను పక్కనపెట్టి



కావాలనే పురుషులకు ఉద్యోగం వేయించుకొని డబ్బులు వసూలు చేసేలా చేసుకుంటూ హాస్పటల్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని కావున వారిని తక్షణమే నంద్యాల ప్రభుత్వాసుల నుండి సాహనంపై వారిని సస్పెండ్ చేయాలని అన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నంద్యాల పట్టణ కార్యదర్శి విష్ణు నాయకులు రవి,చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో గిరిజనులకు స్థానం కల్పించాలి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 7:



తిరుమల తిరుపతి దేవస్థానం( టీటీడి) పాలకమండలి లో గిరిజనుల కు అవకాశం కల్పించాలని టీ ఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాతూ స్వాతంత్ర ము సిద్దించి 75 ఏళ్ళు పూర్తి అయినప్పటికీ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఏర్పాటు లో గిరిజనులకు నేటికి స్తానం కల్పించకుండా ఉండకపోవడం సిగ్గు చేటు అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 50 % నామినేటెడ్ పదవువుల్లో బడుగు వర్గాలకు పదవులు ఇస్తామని టీటీడీ పాలకమండలి లో స్థానం కల్పించలేదు, అంటే గిరిజనులు టీటీడీ పాలకమండలి లో అంటరానివారుగా చూస్తున్నారు. భవిష్యత్తు లో జరగబోయే టీటీడీ పాలకమండలి లో గిరిజనులకు అవకాశం కల్పించకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు, జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్ ,నాయకులు గౌతమ్ నాయక్,విజయ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పక్కాగా జరపండి.

### -నిర్లక్ష్యం వహించే అధికారులపై ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు.

### -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 07:

ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పక్కాగా జరిపి పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఈఆర్ఓ, ఏఈఆర్ఓలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాల్లో పారదర్శక ఓటర్ల జాబితా రూప కల్పనపై ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు, అన్ని మండలాల తాసీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ మేరకు ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పక్కాగా నిర్వహించి పారదర్శక ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఈఆర్ఓ, ఏఈఆర్ఓలను ఆదేశించారు. ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి జాబితా ప్రకారం అన్నీ సక్రమంగానే ఉన్నాయా, చనిపోయిన వారి పేర్లు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వివరాలను పరిశీలించాలని సూచించారు. ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ లో స్వీకరించిన ఫారం-6, 7, 8 కింద వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువత మీద ఓటు నమోదుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డూప్లికేట్ ఓటర్లు జాబితాలోకి రాకుండా చూసుకోవడంతో



పాటు సుమోటోగా డిలీట్ చేయకుండా ఫారం 7 నోటీస్ ఇచ్చి డిలీట్ చేయాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లోని మొత్తం ఓటర్లలో 2 శాతం తొలగింపులు కానీ, 4 శాతానికి మించి చేర్పులు గాని ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమీక్షలో డిఆర్ఓ పుల్లయ్య,నియోజకవర్గాల ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 16న పెద్ద ఎత్తున ఆందోళన.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 16వ తారీఖున ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శి జి సోమన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ సుబ్బరాయుడు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు తెలిపారు. సాయిబాబా నగర్ లో ఉన్న స్వామి రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో ఎం హబీబ్ బేగ్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశం నకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అనేకమంది ఇల్లు లేని పేదలు ఉన్నారు ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో ప్రజలను మభ్య పెట్టడం జరుగుతుంది నంద్యాలలో కుందూ నది ప్రక్కన జగనన్న ఇంటి స్థలాలు ఇచ్చి ఇంతవరకు మొదలు పెట్టలేదు ఆ ప్రాంతమంతా వర్షపు నీరుతో మునిగిపోయింది అధికార పార్టీ నాయకులు పట్టణ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఇంటి స్థలాలు ఇచ్చే పరిస్థితిలో లేరు కనుక ఈ నెల 16న సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ సిపిఐ శాఖ కార్యదర్శులు సహాయ కార్యదర్శి డబ్బు ఖలీల్.మాలి.హుస్సేన్సా .సాల మద్దిలేటి.మద్దయ్య.కరిముల్లా.పీఎంరమేష్.కులాయి.సుబ్బరాయుడు కలాం, భాష , సిద్ధిక్ , మా భాష తదితరులు పాల్గొన్నారు

# వీఆర్ఏ లకు ముఖ్యమంత్రి ఈచ్చిన హామీలను అమలు చేయాలి.

## సీఐటీయూ

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7:

నంద్యాల రాష్ట్ర ముఖ్యమంత్రి (తలారి) లకూ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎపి గ్రామరెవెన్యూ సయాకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్ అధ్యక్ష తనజరిగిన నిరాహార దీక్షలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలవేంకట్ ప్రరంబిచడం జరిగింది.

అనంతరము సీఐటీయూ జల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి బాల వెంకట్ వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి భూపాల్ లో పాల్గొని మాట్లాడుతూ వీఆర్ఏల ప్రధానమైన డిమాండ్స్ అయినా పే స్కేల్ అమలు చేయాలని, నామినేలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా ఉంచాలని, అర్హత కలిగిన వారికి వీఆర్వోలుగా, అటెండర్, వాచ్ మేన్ ప్రమోషన్స్ ఇవ్వాలని డిఏ రికవరీ వెంటనే నిలుపుదల చేయాలని డి ఏ తో కూడిన వేతనం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు గత నాలుగు సంవత్సరాల నుంచి అనేక రూపాల్లో ముఖ్యమంత్రి గారు దృష్టికి తీసుకుపోయిన సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అందుకోసమే ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు అందరూ నిరాహార దీక్ష చేయడం జరుగుతా ఉందని, గత ఎన్నికల ముందు ప్రతిపక్షనేతగా ప్రస్తుతం ముఖ్యమంత్రి ఇచ్చిన ఏ ఒక్క హామీలు అమలు కాలేదని నాలుగు సంవత్సరాలుగా వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు ముఖ్యమంత్రికి విన్నవించిన ఫలితం శూన్యంగా ఉందని వైసీపీ ప్రభుత్వం వచ్చాక వీఆర్ఏలకు ఒక్క రూపాయి పెంచకపోగా ఉన్నటువంటి డి ఏ ను కోత విధించిందని కాబట్టి వెంటనే డి ఏ రికవరీ ఆపాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న కనికరించడం లేదని గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో ఈ నిరాహార దీక్షలు చేస్తున్నామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మా న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు



ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన జరుగుతూ ఉందని, కాబట్టి వెంటనే సమస్య పరిష్కరించకపోతే చలో విజయవాడ కార్యక్రమం చేపట్టడానికి కూడా వెనకాడబోమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు మహేష్ పాములపాడు మండల అధ్యక్షుడు పరమేశు బేతంచెర్ల అధ్యక్షుడు ఎస్కే భాష ఆత్మకూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసులు కొత్తపల్లి మండల అధ్యక్షుడు సలాం నందికొట్కూరు మండల అధ్యక్షుడు మహేశ్వరుడు శివన్న మిడుతూరు మండలం రమణ శీను లతోపాటు జిల్లా వ్యాప్తంగా 300 మంది వీఆర్ఏలు పాల్గొన్నారు.

# 8 వ తేదీ నీటి పారుదల సలహా మండలి సమావేశం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్ట్ 7:

ఈ నెల 8 వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సామూన్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరుగుతుందని ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఖరీఫ్ 2023-24 సంవత్సరానికి వివిధ సాగునీటి కాలువల ద్వారా పంటలకు నీటి విడుదలకు సంబంధించి సమావేశం ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7:

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడి ఎస్ యు)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు కర్నూలు కలెక్టరేట్ ఎదుట ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె జునైద్ బాష,జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి, విద్యార్థులు కు సరైన వసతులు లేక ఇబ్బందులు పడతా ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏమో విద్యార్థులకు పెద్దపీట వేస్తానని గొప్పలు చెప్తా ఉన్న ప్రభుత్వ హాస్టల్లో మాత్రం విద్యార్థుల గోడు వినేవారే లేరని మండిపడ్డారు.పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు ఇస్తున్నటువంటి కాస్మోటిక్ మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు.ప్రభుత్వ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న వార్డెన్, వాచ్ మెన్,కమాటి,వంట మనిషి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.నాడు -నేడు కింద ప్రభుత్వ హాస్టళ్లను అభివృద్ధి చేయాలని కోరారు.తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి గారు సంక్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే వారు నేడు సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులను గాలికి వదిలేసిందని ఆరోపించారు .తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పి



డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి సోమశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బాలాజీ,మనోహర్,హరి,విజయ్,రవీంద్ర,పి.వై.ఎల్ నాయకులు నవీన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సాయం మాటల్లో కాదు చేతల్లో.-సీఎం జగన్

వరద సాయం అందకుంటే ఇక్కడికి వచ్చి నాకు చెప్పండి: సీఎం జగన్

కలెక్టర్లను అన్ని రకాలుగా ఎంపవర్ చేసి, వారిని యాక్టివేట్ చేశానని, ఏ ఒక్కరు కూడా మిగిలిపోకుండా సహాయక కార్యక్రమాలు చేపట్టామని సీఎం జగన్ తెలిపారు. "మీ కలెక్టర్ మీకు బాగానే పని చేశారా? ఎవరైనా సరే ముందుకు వచ్చి మీకు మంచి జరగకపోతే నా ఎదుటే చెప్పండి. ఎందుకు మంచి జరగలేదో నేనే అడుగుతాను. ఇంత గొప్పగా, ఇంత పారదర్శకంగా ప్రతి ఒక్కరికిమంచి జరిగించాలని తపన, తాపత్రయంతో పని చేస్తున్నది మన ప్రభుత్వం. ఇళ్లలోకి నీరు వచ్చిన పరిస్థితుల్లో ఏ ఒక్కరిని వదలకుండా నిత్యావసర సరుకులు ఇవ్వడమే కాకుండా రూ.2 వేలు సాయం చేయాలని నేను ఆదేశించాను. ఎవరికైనా ఈ సాయం అందకపోతే నాకు చెప్పండి. ఇళ్లలోకి నీరు రాకుండా మన ప్రాంతంలో వరద వచ్చినా కూడా రేషన్, నిత్యావసరాలు ఇవ్వాలని ఆదేశించాను. ఎవరికైనా సాయం అందకపోతే నాకు చెప్పండి. ఈ ప్రభుత్వం జవాబుదారీతనం తీసుకుంటాం. కచ్చా ఇళ్లు కానీ, ఇల్లు దెబ్బతిని ఉంటే అందులో వ్యత్యాసం చూపకుండా పేదవాడికి మేలు చేసేలా ప్రతి ఇంటికి రూ.10 వేలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశాను. ఏ ఒక్కరి ఇల్లు దెబ్బతిన్నా కూడా సాయం అందించాలి. ఇంకా ఎవరికైనా సాయం అందకపోతే నాకే చెప్పండి"– సీఎం జగన్

ముంపు ప్రాంతాలవారికి లిడార్ సర్వే ద్వారా మంచి జరుగుతుంది.

గతంలో ఇదే ప్రాంతానికి వచ్చినప్పుడు 41.15 కాంటూర్ లెవల్‌లో లేనటువంటి పరిస్థితి లేదని, కాట్ ఆఫ్ అయిన పరిస్థితిలో తమ గ్రామాలకు వెళ్లిపోతామని చెప్పారని, అటువంటి గ్రామాలకు మంచి చేసేందుకు లిడర్ సర్వే చేయించానని సీఎం జగన్ పేర్కొన్నారు. పారదర్శకంగా 32 గ్రామాలను అంటే 48 పునరావాసాలను 41.15 దాకా నిలబెట్టినా కూడా ఆ మొదటి దఫా నిలబెట్టినప్పుడు కట్ ఆఫ్ అయిన జాబితాలో ఈ గ్రామాలను చేర్చాలనే ఉద్దేశంతో లిడార్ సర్వే ద్వారా 48 పునరావాసాలను సైంటిఫిక్‌గా తీసుకున్నామని తెలిపారు. ఈ గ్రామాల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, నీళ్లు నింపాలంటే మూడు దఫాలుగా నింపాలని, లేదంటే డ్యామ్ లికేజీ అవుతుంద ని అన్నారు. మొదటి దశలో 41.15 దాకా డ్యామ్‌లో నీళ్లు నింపేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందని తెలిపారు. కాంటూర్ లెవల్‌లో వచ్చే ప్రతి నిర్వాసితులకు ప్యాకేజీ ఇస్తామని, ఆర్ అండ్ ఆర్ ఇచ్చేవారికి పరిహారం ఇస్తామని సీఎం భరోసా ఇచ్చారు. లిడార్ సర్వే ద్వారా 32 గ్రామాలకు సంబంధించి మొదటి దఫాలో చేర్చామని, బాధితులకు రావాల్సిన పరిహారం ఇస్తామని అన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే లిడార్ సర్వే పూర్తి చేయించామని తెలిపారు. ఈ నెలాఖరులోగా కేబినెట్ ఆమోదం పొందవచ్చని, కేంద్రం కూడా సీడబ్ల్యూసీ కూడా వారం రోజుల క్రితమే ఈ జాబితా చేరిందని సీఎం జగన్ తెలిపారు. కేంద్ర జలశక్తికి సీడబ్లూసీకి క్లియర్ చేసి పంపుతారని, ఈ సమస్యను కేంద్రం పరిష్కరించే దిశగా ప్రయత్నం జరుగుతుందని పేర్కొన్నారు.

నాకు క్రెడిట్ వద్దు, నాకు కావాల్సిందల్లా ప్రజలకు మంచి జరగటమే

"పోలవరం విషయంలో ప్రధాని మోదీకి రాసిన లేఖలో ఒక్కటే చెప్పాను, అయ్యా..మీరే బటన్ నొక్కండి..మీరే నేరుగా నిర్వాసితులకు డబ్బులు జమ చేయండి. నాకు కావాల్సిందల్లా మా వాళ్లకు మంచి జరగాలి. వారికి నేరుగా డబ్బులు అందాలని ప్రధానికి చెప్పాను" అని సీఎం తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ కింద ఇవ్వాల్సినవన్నీ కూడా త్వరలోనే అందుతాయని, ఇక్కడి ప్రజలు సంతోషంగా ఉండాలంటే ఇది జరగాలని అన్నారు. కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న రూ.6.8 లక్షలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున మరో రూ.3.2 లక్షలు ఇస్తామని ఇప్పటికే జీఓ రిలీజ్ చేశామని పేర్కొన్నారు. దీనికి మీ బిడ్డ కట్టుబడి ఉన్నాడుని ఉద్ఘాటించారు. కేంద్రం డబ్బులు ఇవ్వడం మొదలుపెట్టగానే మీ బిడ్డ



ఇవ్వాల్సిన రూ.3.2 లక్షలు ఇచ్చే కార్యక్రమం చేస్తానని, దశలవారీగా ఇచ్చుకుంటూ పోతానని స్పష్టం చేశారు. కేంద్రం కూడా త్వరలోనే స్పందిస్తుందని తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కచ్చితంగా ఎన్నికలకు వెళ్లేలోపలే మంచి జరుగుతుందని భావిస్తున్నానని అన్నారు. అన్నీ కూడా వచ్చే ఆరు ఏడు నెలల్లో అందరికీ అందుతుందని సీఎం జగన్ తెలిపారు.

మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్నది మీ కోసమే

మీ బిడ్డ మీ కోసం ప్రయత్నం చేస్తున్నాడని, లిడార్ సర్వే చేయించి కేంద్రంపై గట్టిగా ఒత్తిడి చేయిస్తున్నానని సీఎం జగన్ వెల్లడించారు. "గత ప్రభుత్వం మాదిరిగా పోలవరం మేమే కడుతామని, కేంద్రం వద్ద అబద్ధాలు చెప్పడం లేదు. అప్పటి సీఎం చంద్రబాబు బుద్ధి లేకుండా నిర్వాసితులను మోసం చేశాడు. మీ బిడ్డ అలా చేయడు" అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

ఇంతకు ముందు పోలవరం ప్రాజెక్టుకు నాన్నగారు వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో ల్యాండ్ అక్విజేషన్ చేసినప్పుడు మొదట్లో రూ.1.50 లక్షలకు జరిగిందని అన్నారు. దాన్ని తాను చెప్పినట్లుగా రూ.5 లక్షలు ఇస్తామని, మిగిలిన రూ.3.50 లక్షలు కూడా ఇస్తానని సీఎం జగన్ తెలిపారు. మీ బిడ్డ వల్ల ఏ ఒక్కరూ నష్టపోయామనే మాట ఎక్కడా వినపడదని సీఎం జగన్ ఉద్ఘాటించారు. చేతనైతే మీ బిడ్డ మంచే చేస్తాడని, చెడు మాత్రం మీ బిడ్డ ఎప్పుడూ చేయడని సీఎం జగన్ కచ్చితంగా చెప్పారు.

# విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం నేడు.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 7:

ఆంధ్రభోజ శ్రీ కృష్ణదేవరాయల కాలంలో రత్నాలను రాశులుగా పోసి అమ్మినారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని నినదించిన మహారాజు, నేడు దక్షిణ భారత చక్రవర్తులలో అగ్ర గన్యుడు శ్రీ కృష్ణదేవరాయల వారి పట్టాభిషేక దినోత్సవం సందర్భంగ ఆళ్ళగడ్డ టౌన్ లో గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి మరియు గాంధీ మహాత్మునికి ఆళ్ళగడ్డ బలిజ సంఘం నాయకులు నల్లగట్ల బాలుడు గారి ఆధ్వర్యంలో బలిజ సంగీలు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. రాయలవారి వారి సేవలను గుర్తు చేసుకుంటూ, రాయలవారి స్ఫూర్తితో నేటి యువత , బలిజ సంఘీయులు ఐకమత్యంతో కలిసికట్టుగా రాయలసీమలో కూడా రాజకీయంగా ఎదగాలని రాబోయే రోజుల్లో రాయలసీమ లో బలిజలకు పట్టాభిషేకం జరగాలని బలిజ సంఘీయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘీయులు డాక్టర్ ఎం వి ప్రసాద్, సిద్ధి సత్యం, రాందాస్, ఆకుల వెంకటసుబ్బయ్య, అర్జీ గారి నరసింహుడు, కోరే సంజీవరాయుడు, గుత్తి నరసింహుడు, మైలేరి మల్లయ్య, అర్జీ గారి శీను, నీలి వెంకటేశ్వర్లు, నాగిశెట్టి శ్రీధర్, వరద ప్రసాద్,




మంగమ్మగారి ప్రసాద్, ఈశ్వరయ్య, కందుకూరు వీరయ్య, గూబగుండం ఆంజనేయులు, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు, ప్రజా గాయకుడు శ్రీ గద్దర్ మరణం తీవ్ర విషాదకరం

## - : కాట శ్రీనివాస్ గౌడ్

బొల్లారం)తన పాటలతో, మాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన విప్లవ వీరుడి మరణానికి చింతిస్తూ సోమవారం అమీన్ పూర్ మున్సిపాలిటీ బీరంగూడ లో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రెటరీ మహేష్, రమేష్ యాదవ్, నాయకులు కె శ్రీనివాస్, రవీందర్, ప్రకాష్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, విజయ్, మల్లేష్, భిక్షపతి,

# గద్దర్ కు ఘన నివాళి.

ఝరాసంగం)

గద్దర్ నిష్క్రమణ మన రాష్ట్రానికి తీరని లోటనీ అంబెద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు.సోమవారం ఝరా సంగం మండల కేంద్రంలో ని అంబేద్కర్ భవన్ లో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గద్దర్ భౌతికంగా దూరమైన పాటలల రూపంలో నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిపోతారని కొనియాడారు.

ఈకార్యక్రమంలో ఎస్ నర్సింలు మాజీ సర్పంచ్ పెంటయ్య, సంఘం నాయకులు బిడెకన్య పెంటయ్య, తుక్కరం తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7:

జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ మనీజీర్ జిలాని సామాన్ మరియు జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డిని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కోరారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో జూలై 15న మహానంది గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష ప్రభుత్వ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ మధుపై వైసిపి నాయకులు దాడిపై న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్, జిల్లా గౌరవ సలహాదారులు మారం జనార్ధన్ రెడ్డి, కనకరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాషలు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు, కార్యదర్శులు ప్రదీప్, సాయివర్మ తదితరులు పాల్గొన్నారు. బాధిత రిపోర్టర్ కు అండగా ఉన్న మరొక జర్నలిస్ట్ మధుపై కౌంటర్ గా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని, జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

# మహానంది దేవస్థానం పాలకమండలిలో అంతా గోప్యం.



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 7:

మహానంది దేవస్థానం పాలకమండలి సమావేశం అంతా గోపంగా %శ్రీ% జరుగుతున్నట్లు తెలుస్తుంది%ఎ%. గత ఏడాదిన్నర నుంచి పాలకమండలి సమావేశం జరుగుతున్న మీడియాకు అనుమతి ఇవ్వడం లేదు. గతంలో పని చేసిన అధికారులు కానీ పాలకమండలి మరియు చైర్మన్ సభ్యులు కానీ నిర్దేశించిన సమయానికి సమావేశం నిర్వహించి మీడియాను అనుమతించేవారు. తమ తప్పులు బయటపడతాయని ఉద్దేశంతో ప్రస్తుతం మీడియాను దూరంగా ఉంచినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి .కేవలం ఆ ముగ్గురి చర్యలు ప్రతి చర్యలతోనే మండలి సమావేశం ముగుస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం పదకొండు గంటలకు సమావేశం ప్రారంభిస్తామని పాలకమండలి మరియు అధికారులు మీడియా మిత్రులకు సమాచారం అందిస్తున్న ఒంటిగంటకు ప్రారంభించి రెండున్నర గంటలకు ముగించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అధికారులకు పాలకమండలి మరియు చైర్మన్ సభ్యులకు సఖ్యత లేకపోవడంతో ఇష్టానుసారంగా సమావేశాలు నిర్వహించి తీర్మానాలు చేస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత పాలకమండలిలో చేసిన తీర్మానాలకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న సమావేశంలో ఎంతవరకు అమలు అయ్యాయి అమలు కాకపోవడానికి కారణాలు ఏమిటి అనేది చర్చకు రాకపోవడం వివాదాస్పదంగా మారినట్టు తెలుస్తుంది. మీడియాకు పంగనామాలు పెట్టి పబ్బం గడుపుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

# ప్రజా గాయకుడు..గద్దర్ కు ఘన నివాళి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 7:




ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా సమితి మరియు సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక ప్రజా గాయకుడు విప్లవ కెరటం గద్దర్ అన్నగారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ తన ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వాల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే విధంగా ఆయన పాట నడిచిందని అన్నారు గద్దర్ పాటకు వేలాదిమంది యువకులు ఆకర్షితులై ఎర్రజెండా అందుకొని సాయుధ పోరాటం లోకి సాగారని గుర్తు చేశారు ప్రజా కళాకారులకు కాకుండా ఎందరో సాహిత్య అభిమానులకు సంగీత ప్రియులకు ఆయన పాట మాట ఆట అందరిని ఆకట్టుకున్నది అలాంటి అత్యున్నతమైన ప్రజా పాటగా గుర్తింపు పొందిన గద్దర్ మృతి మా మనసులు చాలా కలిసి వేసింది కొద్ది కాలంలోనే పాటల తూట సాయి చందు గారిని గద్దర్ అన్న గారిని కోల్పోవడం మా దురదృష్టమని అలాగే వారి ఆశయాలను కొనసాగిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కాలింగ్ రాముడు శివ నాగయ్య కుల సంఘాల నాయకులు పెద్ద మునయ్య మాట్లాడుతూ గద్దర్ అన్న ఆశయాలబాటలో నడిచి ఏ గమ్యం కొరకు నడిచాడు ఆ గమ్యం వైపు పోరాడుతామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో కళాకారులు పెద్దయ్య జమ్మయ్య ఎర్రన్న మద్దిలేటి ఏఐటి యుసి నాయకులు కుళాయి స్వామి సుబ్బయ్య సిపిఐ సభ్యులు గంగన్న సుబ్రహ్మణ్యం నాగరాజు శ్రీనివాసులు రామకృష్ణ . కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

# టీటీడీ ఛైర్మన్ గా నేడు ఆఖరి సమావేశంలో పాల్గొననున్న వైవీ సుబ్బారెడ్డి.

**వరుసగా నాలుగేళ్ల పాటు టీటీడీ ఛైర్మన్ గా సేవలందించిన వైవీ సుబ్బారెడ్డి**

**ఈ నెల 10న కొత్త ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించనున్న భూమన**

**ఇక నుంచి వైసీపీ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించనున్న సుబ్బారెడ్డి**

ఆంధ్ర ప్రగతి తిరుపతి ఆగస్టు 7:

టీటీడీ ఛైర్మన్ హోదాలో వైవీ సుబ్బారెడ్డి చివరిసారిగా ఈరోజు జరిగే పాలకమండలి సమావేశంలో పాల్గొనబోతున్నారు. రేపటితో ఆయన పదవీకాలం ముగియబోతోంది. కొత్త ఛైర్మన్ గా భూమన కరుణాకర్ రెడ్డి బాధ్యతలను స్వీకరించబోతున్నారు. సుబ్బారెడ్డి వరుసగా రెండు పర్యాయాలు అంటే నాలుగేళ్ల పాటు ఛైర్మన్ గా ఉన్నారు. రేపటి నుంచి ఆయన పూర్తి స్థాయిలో వైసీపీ పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించనున్నారు.

టీటీడీ పాలక మండలి సమావేశం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో ఈరోజు జరగనుంది. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 29 మంది సభ్యులు హాజరుకానున్నారు. ఈనాటి సమావేశాల్లో పలు కీలక తీర్మానాలపై పాలక మండలి చర్చించనుంది.

ఇంకోవైపు ఈ నెల 10న టీటీడీ కొత్త ఛైర్మన్ గా భూమన బాధ్యతలను స్వీకరించనున్నారు. ఉదయం 11.44 గంటలకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బంగారు వాకిలి వద్ద ఛైర్మన్ గా ఆయన రెండో సారి బాధ్యతలను చేపట్టనున్నారు.

